DD9 వార్త
తెలుగు దినపత్రిక

చిన్నపాటి వర్షం వచ్చిన ఆ రెండు మండలాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిపోయింది వంతెన ప్రమాదకరంగా ఉండడంతో రహదారుల అధ్వానంగా మారడంతో భద్రాచలం నుండి బస్సు సౌకర్యం సైతం వెంకటాపురం వాజేడు మండలాలకు లేకుండా పోయింది ఎంతో కాలంగా ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొని ఉన్న ఇక్కడ ప్రశ్నించుకునే సాధించుకునే సత్తా ఉన్న రాజకీయ పార్టీ లేకపోవడం కూడా ప్రజలకు శాపంగా మారిందని చెప్పాలి.



# అక్కో.. అక్కో..అక్కో..

# నీ పనితన మేమైందక్కో

- నరకం చూస్తున్న మక్కో
- మాపై దయచూపకో
- కాస్త కనికరించక్కా
- మంత్రిగా మీ బాధ్యత కాదా
- ఇక్కడి ప్రజల గోడు మీకు పట్టదా
- ఓటు లేకున్నా జిల్లాలో చోటుంది
- మేము ములుగు జిల్లా వాసులమే
- అయినా అభివృద్ధికి దూరమే
- ఇది నీకు న్యాయమేనా

## అక్కాసీతక్క.. శీతకన్నేలా

డిడి 9 వార్త ములుగు జిల్లా

ములుగు జిల్లాలో భాగస్వామ్యంగా ఉండడం ఆ రెండు మండలాలకు శాపంగా మారిందా... ప్రజలకు కష్టం వస్తే అక్కడ నేనుంటా అని చెప్పుకునే మంత్రి సీతక్క ఇలాకాలో వెంకటాపురం వాజేడు మండలాలు వెలివేయబడ్డాయా. అక్కడి ప్రజలు నరకయాతన పడుతున్న పరిస్థితుల పట్ల సీతక్క ఎందుకు సీరియస్ గా స్పందించడం లేదు.. ఎంతోకాలంగా ఆ రెండు మండలాల ప్రజలు ముఖ్యంగా ఆదివాసీలు రహదారుల సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్న మంత్రిగా ఉండి కూడా సీతక్క ఆ సమస్య పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యమేమిటి? అనే అనుమానాస్పద ప్రశ్నలకు ఇక్కడ సమాధానం దొరకడం లేదు. అధికారంలో ఉండి కూడా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న అధ్వానపు రహదారుల దుస్థితి పట్ల ఇప్పుడు లెక్క లేకుండా ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో బాధిత ప్రజానీకం కూడా సమాధానం చెప్పే రోజులు వస్తాయనే ఆలోచన అటుమంత్రికి ఇటు అధికార పార్టీ నాయకులకు అర్థం కావట్లేదా.. ఒకవేళ అయినా కానట్లు నటిస్తున్నారా..

### ప్రజలు నిత్యం నరకయాతన



ములుగు జిల్లా నుండి కీలక మంత్రిగా ఉన్నారు. ఒక మంచి పని కోసం ఆమె చెపితే సీఎం రేవంత్ రెడ్డి కూడా కాదనరు. అలాంటి జిల్లాలో భాగస్వామ్యంగా ఉన్న రెండు మండలాల ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తుంటే కనీసం ఆమెకు జాలి కూడా కలగడం లేదు. మంత్రి సీతక్క... పార్టీ అధికారంలో లేకముందు మానవతావాదిగా పేరు తెచ్చుకున్నారు. అప్పట్లో ఆమె చేసే పనులన్నీ మానవీయ కోణంలోనే ఉండేవి ముఖ్యంగా కరోనా సమయంలో ఆమె చేసిన సేవలు దేశవ్యాప్తంగా చర్చించుకున్నాయి ఆ సమయములోనే ఆమెకు బ్రాండ్ ఇమేజ్ సంపాదించుకున్నారు ప్రస్తుతం ఆమె అధికార పార్టీలో ఉన్నారు . మంత్రిగా ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు ముఖ్యమంత్రికి అత్యంత దగ్గరగా ఉండే మంత్రులలో ఆమెది నిజంగానే మొదటి స్థానం. అలాంటి ఆమె తలుచుకుంటే కాని పనేది ఉండదు కానీ ఎందుకో ఆమెకు వెంకటాపురం వాజేడు మండలాలు అంటే సీత కన్ను అనే ప్రచారం ఉంది ఇక్కడి ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డా ఆమె పట్టించుకోరట

# ఇసుక మాఫియా కోరల్లో ములుగు జిల్లా

ఇసుక మాఫియా కోరల్లో చిక్కుకొని ములుగు జిల్లా సర్వనాశనం అయ్యింది ఇసుక లారీల కారణంగా రహదారుల విధ్వంసం జరుగుతోంది ప్రధానంగా ములుగు జిల్లా పరిధిలోని వెంకటాపురం వాజేడు మండలాల్లో రహదారుల విధ్వంసం జనజీవనాన్ని నరకంలోకి నెట్టేసింది. ఇసుక లారీల ప్రభావంతో చర్ల నుండి వెంకటాపురం వాజేడు వరకు రహదారి సొరంగాల మాదిరిగా గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి గుంతలమైన రహదారుల్లో ప్రయాణాలు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి ఆ రహదారుల్లో ప్రయాణం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది . ఓవర్ లోడింగ్ తో సంచరిస్తున్న ఇసుక లారీలు వల్ల చర్ల వెంకటాపురం మధ్యలో ఉన్న ప్రధానమైన వంతెన కృంగిపోవడంతో వెంకటాపురం మండలానికి రహదారి సౌకర్యం రవాణా సౌకర్యం ప్రశ్నార్థకంగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చిన ఆ రెండు మండలాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిపోయింది వంతెన ప్రమాదకరంగా ఉండడంతో రహదారుల అధ్వానంగా మారడంతో భద్రాచలం నుండి బస్సు సౌకర్యం సైతం వెంకటాపురం వాజేడు మండలాలకు లేకుండా పోయింది ఎంతో కాలంగా ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొని ఉన్న ఇక్కడ ప్రశ్నించుకునే సాధించుకునే సత్తా ఉన్న రాజకీయ పార్టీ లేకపోవడం కూడా ప్రజలకు శాపంగా మారిందని చెప్పాలి





## సీతక్క విషయానికి వద్దాం

వెంకటాపురం వాజేడు మండలాల్లో రహదారుల అధ్వానంగా మారాయి...రాకపోకలకు ఇబ్బందులు... బస్సులు రావడం లేదు... ఇవన్నీ తెలిసిన వాస్తవాలే. కానీ రెండు మండలాల్లో నెలకొన్న ఇలాంటి దౌర్భాగ్యపు దుర్మార్గపు పరిస్థితులను మంత్రి సీతక్క కూడా పట్టించుకోవడం లేదు అన్నీ తెలిసిన ఆమె కూడా మౌనంగానే ఉంటున్నారు ఎందుకనో సీతక్కకు ఆ మండలాల పట్ల వివక్షత ఉందని భావన అక్కడి ప్రజలకు వచ్చేసింది ఆ ప్రాంత ప్రజల పట్ల కనీసం మానవతా దృక్పథాన్ని కూడా ఆమె ప్రదర్శించలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి మరీ అంతలా ఆ రెండు మండలాలు చేసుకున్న పాపం ఏమిటనేది ఇప్పటికీ అర్థం కాని ప్రశ్న గానే మిగిలింది. వెంకటాపురం వాజేడు మండలాలు ఓ ట్లపరంగా భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్నప్పటికీ  జిల్లాపరంగా ములుగు జిల్లాకు సంబంధించిన వారేగా సీతక్క రాష్ట్ర మంత్రిగా ఉండి ఈ రెండు మండలాల ప్రజల ఇబ్బందులను పట్టించుకోవాలిగా మరి ఎందుకు పట్టించుకోవడం లేదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రహదారుల విధ్వంసం మరింత పెరిగింది. గత పాలకుల హయాంలో కూడా ఇదే పరిస్థితి ఉండేది వారు అప్పట్లో పట్టించుకోకపోవడం ప్రజలకు శాపంగా మారింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పాటను అనుసరిస్తే ఆ పాలనకు మీ పాలనకు తేడా ఏమున్నట్లు అనే ప్రశ్నలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి సీతక్క తలుచుకుంటే.... మనసు పెడితే... మానవతా దృక్పథాన్ని చూపిస్తే... ప్రాంతాల పట్ల వివక్షతను దూరం పెడితే... రెండు మండలాలకు సంబంధించిన రహదారుల సమస్యను పరిష్కరించడం పెద్ద విషయమేమీ కాదు కానీ సీతక్క ఈ రెండు ప్రాంతాల పట్ల ఎందుకో సీత కన్ను వేస్తున్నారు సీతక్క పట్టింపు లేని తనంపై ఇక్కడ అధికార పార్టీ నేతలు సైతం మౌనంగానే ఉంటున్నారు అధికారం అయితే వచ్చింది కదా ఇక ప్రజల కష్టాలు మనకెందుకులే అన్న రీతిలోనే కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు మంత్రి సీతక్క మానవతా దృక్పథాన్ని ప్రదర్శించి వెంకటాపురం వాజేడు మండలాల్లో అతిపెద్ద సమస్యగా ఉన్న రహదారుల విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నా